తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 01 - 11 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2

పట్టభద్రులు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

ప్రజావారధి/మోత్కూరు

పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమను ఓటును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి కోరారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదులో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమన్నారు. నవంబర్ 6 వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశముందని, ఫాం 18 ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చని, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేయిస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల గొంతుకగా ఉండే సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి పట్టభద్రున్ని కలిసి ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, ఎమ్మెల్సీ ఓటు నమోదు ఇంచార్జ్ ఉదయ్ కుమార్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, వార్డు మెంబర్లు బొడ్డు అవిలయ్య, బొడ్డు మహేష్, మాజీ కోఆప్షన్ మెంబర్ అష్రఫ్ జానీ, మాజీ వార్డ్ మెంబర్ ఎలుగు మత్స్యగిరి, బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి నాయిని ఉపేందర్, నాయకులు గనగాని వెంకటయ్య, రహీం భాషా, బలిక బిక్షం, దేవసరి స్వామి, ముక్కెర్ల అశోక్, టింకు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావారధి జర్నలిస్ట్‌కు కాంగ్రెస్ నాయకుని బెదిరింపులు

కాంగ్రెస్ నాయకుని బెదిరింపులపై మోత్కూరులో జర్నలిస్టుల నిరసన

ప్రజావారధి/మోత్కూరు
యాదాద్రి జిల్లా మోత్కూర్ లో ప్రజావారధి జర్నలిస్టు అవిశెట్టి యాదగిరిపై కాంగ్రెస్ నాయకుని బెదిరింపులపై జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ యాదగిరిపై బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుడు చింతల విజయ భాస్కర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మోత్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టు యాదగిరి రాసిన వార్త పై ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఖండించాలని, లేనిపక్షంలో వివరణతో కూడిన ప్రెస్ నోట్ ఇవ్వాలే తప్పా బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజా సమస్యలతో పాటు రాజకీయ పార్టీల నాయకుల వార్తలను నిష్పక్షపాతంగా రాసే జర్నలిస్టుల పై బెదిరింపులకు పాల్పడటం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, జర్నలిస్ట్ యాదగిరిపై బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ లీడర్ విజయభాస్కర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్ట్ యాదగిరిపై బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుడు విజయభాస్కర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు ప్రదీప్ శర్మ, ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్, జర్నలిస్టులు బొడిగె శ్రీహరి, కూరెళ్ళ వెంకన్న, మాశెట్టి వెంకన్న, దబ్బెటి రమేష్, ఈదునూరి కృష్ణ, గంట శ్రీనివాస్ రెడ్డి, గాదెనబోయిన నాగరాజు, కూరెళ్ళ విష్ణు, మోత్కూరు రమేష్, వారాల రాకేష్, నర్రె సురేష్, వారాల నరేష్, గనగాని రాజేష్, గోపాల్దాస్ సాయి, అవిశెట్టి యాదగిరి, ఎర్రవెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.